ఆకాశవాణి హైదరాబాద్ కేంద్రం

ప్రాంతీయ వార్తా విభాగం

ప్రాంతీయ వార్తలు

తేదీ:12.09.2024 సమయం 13.10 గంటలు

ముఖ్యాంశాలు

1. ఖమ్మం, సూర్యాపేట జిల్లాలో వరద ప్రభావిత ప్రాంతాల్లో రెండో రోజూ కేంద్ర బృందం పర్యటిస్తోంది.
2. రాష్ట్రవ్యాప్తంగా ఈ నెల 17వ తేదీన ప్రజాపాలన దినోత్సవం నిర్వహించాలని ప్రభుత్వం నిర్ణయించింది.
3. ఆనకట్టలలో కాల్వల భద్రతపై మరింత దృష్టి సారించాలని జలవనరుల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి అధికారులను ఆదేశించారు.
4. రాష్ట్రంలో రైతుల ఆత్మహత్యలను రాష్ట్ర ప్రభుత్వం పట్టించుకోవడంలేదని బీఆర్ఎస్ పార్టీ ఆరోపించింది.

**<u>కేంద్ర బృందం –ఖమ్మం</u>**

ఖమ్మం జిల్లాలో భారీ వర్షాలు , వరద ప్రభావిత ప్రాంతాలలో నష్టాల మదింపు కోసం కేంద్ర బృందం ఈరోజు పర్యటించింది. జాతీయ విపత్తు నిర్వహణ సంస్థ సలహాదారు కల్నల్ కెపి. సింగ్ నేతృత్వంలోని ఆరుగురి సభ్యుల బృందం ఈ పర్యటనలో భాగంగా ఖమ్మోంలోని బొక్కల గడ్డ, మోతినగర్, ప్రకాష్ నగర్ తదితర ముంపు ప్రాంతాల్లో పర్యటించింది.మున్నేరు పరీవాహక ప్రాంతాల్లో వరదల కారణంగా రోడ్లు, దెబ్బతిన్న ఇళ్లు, సర్వం కోల్పోయిన కుటుంబాలను కేంద్ర బృందం నష్టాన్ని అడిగి తెలుసుకుంది.

పీటీసీ...ఖమ్మం

**కేంద్ర బృందం**

సూర్యాపేట జిల్లాలో వరద ప్రభావిత ప్రాంతాలలో నష్టాల పరిశీలనకు కేంద్ర బృందం ఈరోజు పర్యటిస్తుంది. జిల్లాలోని అనంతగిరి మండలం గొండ్రియాల , కోదాడ మండలం తొగర్రాయి కూచిపూడి గ్రామలు, చిలుకూరు మండలం నారాయణపురం, మాట్టపల్లి మండలం మఠంపల్లి, మట్టపల్లి లో పంట నష్టం , కూలిన ఇళ్లను నడిగూడెం మండలం కాగిత రామచంద్రపురం లో నాగార్జునసాగర్ ఎడమ కాలువ తెగిన ప్రాంతాన్ని ఈ బృందం పరిశీలిస్తుంది.

పీటీసీ....సూర్యాపేట

**ప్రజాపాలన దినోత్సవం**

రాష్ట్ర వ్యాప్తంగా ఈ నెల 17వ తేదీన ప్రజాపాలన దినోత్సవం నిర్వహించాలని ప్రభుత్వం నిర్ణయించింది. హైదరాబాద్ లో జరిగే ప్రధాన కార్యక్రమంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి జాతీయ పతాకాన్ని ఆవిష్కరిస్తారు. జిల్లాల వారీగా పతాకాలను ఆవిష్కరించే ప్రముఖులతో రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారి జాబితా విడుదల చేశారు. ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క ఖమ్మంలో , స్పీకర్ గడ్డం ప్రసాద్ వికారాబాద్ లో , శాసన మండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి యాదాద్రి భువనగిరిలో , రెవెన్యూ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి వరంగల్ లో , జలవనరుల మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి సూర్యాపేటలో ,ప్రభుత్వ సలహాదారులు వేం నరేందర రెడ్డి , కె.కేశవరావులు రంగారెడ్డి , మెదక్ లో జాతీయ పతాకాలను ఆవిష్కరిస్తారు.

డెస్క్

**కేంద్ర బృందం – సూర్యాపేట**

సూర్యాపేట జిల్లా లో భారీ వర్షాల కారణంగా జరిగిన నష్టాన్ని అంచనా వేసేందుకు నేషనల్ డిజాస్టర్ మేనేజ్మెంట్ అథారిటీ, కేంద్ర హోమ్ శాఖ జాయింట్ సెక్రెటరీ కర్నల్ కీర్తి ప్రతాప్ సింగ్ నేతృత్యంలోని ఆరుగురు సభ్యుల బృందం రెండు టీములుగా విడిపోయి జిల్లాలో పర్యటించారు.

జిల్లాలో జరిగిన నష్టాన్ని అంచనా వేశారు. వీరి వెంట జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవర్ ఉన్నారు. జిల్లాలో జరిగిన నష్టాన్ని వారికి వివరించారు.

పిటిసి, సూర్యాపేట

**ఆనకట్టలు-ఉత్తమ్**

ఆనకట్టలు, కాలువల భద్రతపై మరింత దృష్టి సారించాలని, వాటి సంరక్షణ కోసం 18 వందల లస్కర్ ఉద్యోగాల భర్తీ ప్రక్రియను వెంటనే పూర్తి చేయాలని జలవనరుల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి అధికారులను ఆదేశించారు. రాష్ట్రంలో ఆనకట్టలు , కాలువల విషయంలో నిర్లక్ష్యాన్ని సహించబోమని , అందుకు బాధ్యులపై చట్టపరంగా చర్యలు ఉంటాయని హెచ్చ రించారు. హైదరాబాద్ లో నిన్న జరిగిన సంబంధిత అధికారుల సమావేశంలో మంత్రి మాట్లాడుతూ, జాతీయ ఆనకట్టల భద్రతా సంస్థ నుంచి , మేడిగడ్డ , సుందిళ్ల అన్నారం ప్రాజెక్టుల తుది నివేదికను వెంటనే తెప్పించాలని ఆదేశించారు. సమ్మక్క-సారక్క ప్రాజెక్టుకు సంబంధించి భూసేకరణ ప్రక్రియ వచ్చే మార్చి నాటికి పూర్తి చేయాలని , ఈ ప్రాజెక్టు చత్తీస్ గఢ్ ప్రభుత్వం నుంచి అనుమతుల ప్రక్రియను వేగవంతం చేయాలని మంత్రి అన్నారు.

డెస్క్

**పాడి..అరికెపూడి**

హైదరాబాద్ శేరిలింగంపల్లి శాసనసభ్యుడు అరికపూడి గాంధీ కాంగ్రెస్ పార్టీలో చేరడం పట్ల భీఆర్ ఎస్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి చేసిన అనుచిత వ్యాఖ్యలతో రెండు పార్టీల కార్యకర్తల మధ్య ఈ ఉదయం ఉద్రిక్తత చోటు చేసుకుంది. ఇద్దరు శాసనసభ్యులు సవాళ్లు, ప్రతిసవాళ్లు చేసుకున్న నేపథ్యంలో అరికపూడి గాంధీ తన అనుచరులతో కొండాపూర్ లోని కౌశిక్ రెడ్డి నివాసానికి చేరుకోవడంతో ఉద్రిక్తత చోటు చేసుకుంది. కాంగ్రెస్ శ్రేణులు కౌశిక్ రెడ్డి

నివాసం గేట్లను నెట్టుకుంటూ వెళ్లి , ఇంటిఅద్దాలను పగులకొట్టారు. అరికపూడి సంఘటలన స్థలంలో బైఠాయించారు. తమ పార్టీపై శాసనసభ్యుడిగా గెలిచిన గాంధీ , పదవికి రాజీనామా చేసి కాంగ్రెస్ లో చేరాలని కౌశిక్ రెడ్డి డిమాండ్ చేస్తున్నారు. ఆందోళనకారుల ను అదుపు చేసేందుకు పోలీసులు ప్రయత్నిస్తున్నారు. డెస్క్

డెస్క్

**<u>కేటీఆర్-హరీష్</u>**

రాష్ట్రంలో రుణమాఫీ కాలేదని , పెట్టుసాయం రైతు భరోసా లేదని రైతులు ఆత్మహత్యలు చేసుకుటంటున్నప్పటికీ ప్రభుత్వం పట్టించుకోవడం లేదని బీఆర్ఎస్ కార్యనిర్వాహక అధ్యక్షుడు తారక రామారావు ఈరోజు ఆరోపించారు. తమ ప్రభుత్వం రైతును రాజును చేస్తే , ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం ప్రాణాలు తీస్తోందని విమర్శించారు. కాగా , మాజీమంత్రి హరీష్ రావు నరసాపూర్ లో మాట్లాడుతూ , రాష్ట్ర ప్రభుత్వం హామీలు నెరవేర్చలేక హైడ్రా పేరిట ప్రజలను పక్కదారి పట్టిస్తోందని విమర్శించారు. 41 లక్షల మంది రైతులకు రుణమాఫీ చేయవలసి ఉండగా, కేవలం 21 లక్షల మందికే వర్తింప చేసి గొప్పలు చెప్పుకుంటున్నారని అన్నారు. రేవంత్ రెడ్డి తీరుతో రాష్ట్రానికి పెట్టుబడులు రావడంలేదని , రియల్ ఎస్టేట్ రంగం సంక్షోభంలో పడిందని అన్నారు.

డెస్క్

**<u>సంపూర్ణత అభియాస్ ()</u>**

ములుగు జిల్లాలో సంపూర్ణత అభియాన్ లో భాగంగా పోషకారం ఈ నెలాఖరు నాటికి నూరు శాతం సాధిస్తామని ములుగు జిల్లా ఏటూరునాగారం సిడిపిఓ ప్రేమలత చెప్పారు. దీనిపై ఆమె ఆకావవాణి ప్రతినిధి సౌమ్యతో తో మాట్లాడుతూ....... **<u>సౌండ్ బైట్</u>**

పీటీసీ...ములుగు

**<u>గణేశ్</u>**

అయిదు రోజుల పాటు పూజలు అందుకున్న  గణేశుడు నిమజ్జనం కోసం తరలి రావడంతో హుస్సేన సాగర్ ట్యాంక్ బండ్, నెక్లెస్ రోడ్డు సందడిగా మారాయి.  ఈ వేకువ జాము నుంచే పెద్ద సంఖ్యలో గణేశ్ ప్రతిమలతో వాహనాలు చేరుకుంటున్నాయి. సచివాలయం నుంచి నెక్లెస్ రోడ్డు, పీపుల్ ప్లాజా వరకు  గణపతి విగ్రహాలతో  వాహనాలు బారులుదీరాయి మరోవంక ఖైరతాబాద్ వినాయకుడిని దర్శించేందుకు భక్తులు పెద్ద సంఖ్యలో వస్తున్నారు.  మాజీ ఉపరాష్ట్రపతి వెంకయ్యనాయుడు స్వామి వారిని దర్శించుకున్నారు.
డెస్క్

**చెరువులపై సమీక్ష**

సంగారెడ్డి జిల్లాలో హెచ్ఎండిఏ పరిధిలోని ఎనిమిది మండలాలలో 666 చెరువులు, కుంటలకు సంబంధించి ఫైనల్ నోటిఫికేషన్ కోసం  మ్యాప్ లు సిద్ధం చేయాలని , క్షేత్రస్థాయి పరిశీలన జరపాలని జిల్లా కలెక్టర్  క్రాంతి వల్లూరు రెవెన్యూ , నీటిపారుదల శాఖల అధికారులను ఆదేశించారు. చెరువులు కుంటలు, ఎఫ్టిఎల్, బఫర్ జోన్లతో పాటు వరద కాలువల ఆక్రమణలు పాలుకాకుండా చర్యలు తీసుకోవాలని నిన్నటి సమీక్ష సమేవేశంలో సూచించారు. అదనపు కలెక్టర్ చంద్రశేఖర్, హెచ్ఎండిఏ పరిధిలోని ఎనిమిది మండలాల తాసిల్దార్ లు , నీటిపారుదల శాఖ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

పీటీసీ, సంగారెడ్డి

**బండి సంజయ్**

రాష్ట్ర ప్రజలు వరదలతో అల్లాడుతుంటే బీఆర్ ఎస్ అదినేత చంద్రశేఖరరావు ప్రతిపక్ష నేతగా కూడా ప్రజల్లోకి రావడంలేదని కేంద్ర మంత్రి బండి సంజయ్  అన్నారు. అనేక అవినీతి , అక్రమాల ఆరోపణలు ఎదుర్కొంటున్న ఆయన శిక్ష నుంచి తప్పించుకోలేరని అన్నారు.  నిన్న హైదరాబాద్ శేర్ లింగంపల్లిలో జరిగిన బీజేపీ సభ్యత్వ నమోదు  కార్యక్రమం సందర్భంగా ఆయన మాట్లాడుతూ, హామీలను అమలు చేయడంలో విఫలమైన రాష్ట్రం ప్రభుత్వం, వాటి

నుంచి ప్రజల దృష్టిని మళ్లించేందుకు రుణమాఫీ సర్వే, హైడ్రా లాంటి అంశాలనవు తెరమీదికి తెచ్చిందన విమర్శించారు. అతి తక్కువ సమయంలో అత్యధిక ప్రజావ్యతిరేకతను మూటకట్టుకుందని బండి సంజయ్ అన్నారు.

డెస్క్